క్లుప్తంగా

విద్యార్థులకు హ్యాండ్‌రైటింగ్ పోటీలు



ఫిరంగిపురం: మండల కేంద్రంలోని గాలిబాలి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పోటీలు బుధవారం నిర్వహించారు. గ్రంథాలయాధికారి సత్యశిరీష మాట్లాడుతూ ఇటీవల గ్రంథాలయంలో 180 మంది విద్యార్థులకు లూసిడా హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. దానిద్వారా ఇప్పటివరకు పొందిన శిక్షణ ద్వారా వారికి పోటీలు నిర్వహించామని వారిలో పి.యశ్వంత్ ప్రథమ బహుమతి గెలుపొందగా, ద్వితీయ బహుమతిని తేజ్వల్, తృతీయ బహుమతిని షణ్ముఖశ్రీ శివసాయి గెలుపొందినట్లు చెప్పారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాలను శిక్షకులు జున్నుసాహెబ్, చాందిని పర్యవేక్షించారు. కార్యక్రమంలో కె.శౌరిప్రాన్సిస్, పి.సుందరరావు, ఎం.సుందరరావు, జి.జోజప్ప పాల్గొన్నారు.

ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు



దుగ్గిరాల(తాడేపల్లి రూరల్): నటుడు, నిర్మాత సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలను బుధవారం దుగ్గిరాలలోని ముర్తుజానగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 350 పైగా చిత్రాల్లో నటించి అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి కృష్ణ అని అన్నారు. కార్యక్రమంలో షేక్ కౌనేస్, షేక్ బాజీ, షేక్ జాన్ సైదా, ఖాదర్ బేగ్, షేక్ సమద్, షేక్‌జిలాని, కాకా వెంకటేశ్వర్లు, బి.యల్లేశ్వరరావు, కె.చంద్రం, టి.శ్రీరాములు, పి.వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఫౌండేషన్‌కు అనిల్ చక్రవర్తి విరాళం



మంగళగిరి: రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చార్టర్ ప్రెసిడెంట్ ఇనుసూరి అనిల్ చక్రవర్తి రోటరీ ఫౌండేషన్‌కు రూ.1000 డాలర్లు విరాళం బుధవారం అందజేశారు. అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా అందిస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ చారిటీ నావిగేటర్‌తో వరుసగా 16 సార్లు అత్యుత్తమ 4 స్టార్ రేటింగ్ పొందిన అత్యున్నత సేవా సంస్థ రోటరీ ఫౌండేషన్ మాత్రమేనన్నారు. ఉత్తమ రోటరీ సంస్థకు ఇచ్చే డొనేషన్లు పూర్తిగా సద్వినియోగమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు త్రిపురమల్లు సతీష్ బాబు, ఫౌండేషన్ డైరెక్టర్ నిరంజన్‌గుప్తాలకు అందజేయగా కార్యక్రమంలో ప్రతినిధులు గాజుల శ్రీనివాసరావు, అన్నే రత్నప్రభాకర్, అందె మురళీమోహన్ పాల్గొన్నారు.

ఆరో బెటాలియన్‌లో ఉచిత వైద్య శిబిరం



మంగళగిరి: నగర పరిధిలోని ఆరో బెటాలియన్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్యాన్సర్ కేర్ విజయవాడ ఆధ్వర్యంలో బెటాలియన్ అధికారులకు సిబ్బందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. క్యాన్సర్ కేర్ డాక్టర్ రేడియో అంకాలజిస్ట్ డాక్టర్ పీఎస్ఎస్ రావు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎంతో ఒత్తిడి కూడుకున్నదని పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాలు పాటించాలని సూచించారు. బెటాలియన్ కమాండెంట్ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పోలీసులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు డాక్టర్లు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఈఎస్ సాయిప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసబాబ్జి, డాక్టర్లు ఎం.గౌతమి, ఎం.బాంధవి పాల్గొన్నారు.

అధిక లోడుతో వెళ్తున్న లారీకి జరిమానా

తెనాలిరూరల్: అధిక లోడుతో వెళ్తున్న లారీకి అధికారులు జరిమానా విధించారు. కొల్లిపర మండలం అత్తోట వద్ద అధిక ఇసుక లోడుతో వెళుతున్న లారీలను ఎస్ఈబీ తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, సిబ్బంది మంగళవారం గుర్తించారు. లారీ యజమానికి రూ.16 వేల జరిమానా విధించారు.

అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ లబ్ధి

- వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్
- ఐనవోలు లే అవుట్‌లో పట్టాలు పంపిణీ



ఐనవోలు లే అవుట్‌లో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: ఏపీలో అర్హతే ప్రామాణికంగా కుల మతాలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందిస్తున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. తుళ్లూరు మండలం ఐనవోలు లే అవుట్‌లో పేదలకు పట్టాల పంపిణీ బుధవారం నిర్వహించారు. అనంతవరం, నెక్కల్లు, వడ్డమాను, బోరుపాలెం, అబ్బురాజుపాలెం, రాయపూడి, తుళ్ళూరు, వెలగపూడి, శాఖమూరు, నేలపాడు, ఐనవోలు, వెంకటపాలెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదలంటే చంద్రబాబుకు తొలి నుంచి అలుసని, అందుకే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా అడ్డుకునేందుకు కోర్టుల్లో తప్పుడు కేసులు వేయించారని పేర్కొన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని దోచుకోవడమే అజెండాగా చంద్రబాబు రాష్ట్రంలో రాజకీయాలు చేశాడే తప్ప ఏనాడు పేదల కోసం ఒక్క మంచి పని చేయలేదని చెప్పారు. 600 పేజీల మేనిఫెస్టో ఇచ్చి ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన బాబుకు గత ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, ఎన్నికలు సమీపిస్తుండటంతో మేనిఫెస్టో పేరుతో బాబు మళ్లీ మోసం చేసేందుకు బయల్దేరితే ప్రజలు నమ్మేంత పిచ్చివాళ్ళు కాదన్నారు. అమరావతిలో 51 వేల మంది పేదలకు స్థానం కల్పించిన జగనన్నకు ప్రజలు ఈ ప్రాంతంలో నీరాజనాలు పలుకుతున్నారని వివరించారు. 29 గ్రామాలను రెచ్చగొట్టి దొంగ దీక్షలు చేయిస్తున్న చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు డిపాజిట్లు లేకుండా ఉనికి గల్లంతు చేయడం ఖాయమన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్ర బాబు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి



వలంటీర్లను సన్మానిస్తున్న కత్తెర సురేష్‌కుమార్

మేడికొండూరు: వలంటీర్ల సేవలు అభినందనీయమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని శిరిపురంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గౌరవ వేతనంతో అంకిత భావంతో సేవలందిస్తున్నారన్నారు. వారందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తున్న వీరికి అభినందనలు తెలిపారు. గతంలో పెన్షన్లు తీసుకోవాలంటే క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేదని వివరించారు. వలంటీర్ల వ్యవస్థ వచ్చాక సుదూర ప్రాంతాల్లో ఉన్నవారికి పెన్షన్ అందిస్తున్నారని కొనియాడారు. ఈసందర్భంగా సేవారత్న, సేవామిత్ర అవార్డులను వలంటీర్లకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, ఎంపీడీఓ శోభారాణి, మండల కన్వీనర తాళ్లూరి వంశీకృష్ణ, కుంభా త్రివేణి, అబ్బాస్, మిరియాల శివరామకృష్ణ, అబ్దుల్లా, ఆవుల సంజీవరెడ్డి, వి.భారతి, వైస్ ఎంపీపీ భవనం రాజశేఖర రెడ్డి, యలమందారెడ్డి పాల్గొన్నారు.

యువత స్టార్టప్‌ల వైపు దృష్టి సారించాలి

కేఎల్‌యూ ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రసాద్



మాట్లాడుతున్న కేఎల్‌యు ప్రసాద్

తాడేపల్లిరూరల్: యువత స్టార్టప్‌ల వైపు దృష్టి సారించాలని కేఎల్‌యూ ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ అన్నారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో 'అమృత్ కాల్ అధ్యాయ్'లో భాగంగా అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు తలపెట్టిన వినూత్న సాంకేతిక, వ్యాపార ప్రక్రియ, రీ ఇంజినీరింగ్ ఆలోచనలను స్థాపించే వారికి నిధులను కేటాయించే అవకాశాల గురించి వివరించారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంక్యుబేషన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమం క్రింద ప్రారంభ దశ స్టార్టప్‌ల కోసం కేఎల్‌యూ నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిశోధన మరియు అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.రామకుమార్ మాట్లాడుతూ హైడ్రో కార్బన్ సెక్టార్‌లో స్టార్టప్ ఐడియాల కోసం తమ సంస్థ నుంచి నిధుల అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. గత మార్చి నెలలో ఇండియన్ ఆయిల్ వర్ధమాన ఆవిష్కర్తలు, నూతన వ్యవస్థాపకుల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరినట్లు తెలిపారు. నూతనంగా స్టార్టప్‌లను ప్రారంభించే వారికి ఇది ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కేఎల్ స్టార్టప్ ముఖ్య అధికారి గోవిల్ అలోక్, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ మరియు ఎంటర్ పెన్యూర్‌షిప్ డైరెక్టర్ డాక్టర్ కె.రాజశేఖర్, మేనేజర్ డాక్టర్ సన్నీ అగర్వాల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ పంకజ్ కస్లీవాల్ పాల్గొన్నారు.

పొగాకు అనర్థాలపై వినూత్న ప్రచారం



విద్యార్థుల ఫ్లాష్‌మాబ్

తెనాలి: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎన్‌వీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో అవగాహన ర్యాలీ చేశారు. కాలేజ్ నుంచి విద్యార్థులంతా పొగాకు వ్యతిరేక నినాదాలతో మార్కెట్ పుర వేదిక వరకు ర్యాలీగా వచ్చారు. అక్కడ మానవహారంగా ఏర్పడి, పొగాకు వ్యతిరేకత ముఖ్య లక్ష్యాన్ని, వాటివల్ల జరిగే అనర్థాలను విద్యార్థినీ విద్యార్థులు వేర్వేరుగా ఫ్లాష్ మాబ్‌తో కళ్లకు కట్టినట్టు చూపారు. పొగాకు వల్ల కలిగే నష్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేయాలనే భావనతో ప్రజలకు అవగాహన కల్పించటమే కార్యక్రమ ఉద్దేశమని కాలేజి కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ చెప్పారు. టూ టౌన్ సీఐ ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పొగాకుకు వ్యతిరేకంగా విద్యార్థులు కార్యక్రమాన్ని చేపట్టటం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామారావు మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే నష్టాలు, క్యాన్సర్‌కు దారితీసే తీవ్రతను వివరించారు. కాలేజి అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, కార్య నిర్వహణ అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు, సురేష్, అజయ్ పాల్గొన్నారు.

ధూమపానంతో జీవితాలు ఛిద్రం

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ



మాట్లాడుతున్న డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ నీలం ప్రభావతి, డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు

గుంటూరు మెడికల్: పొగాకు ఉత్పత్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీలి ఉమాజ్యోతి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జరిగిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. 'పొగతాగటం మానుకో ఆరోగ్యాన్ని కాపాడు కో జీవితాన్ని ఎంచుకోండి..పొగాకును కాదు' అంటూ నర్సింగ్ విద్యార్థినులు ర్యాలీలో నినాదాలు చేశారు. డాక్టర్ ఉమాజ్యోతి మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల పలు వ్యాధులు సంక్రమించి ప్రాణానికే ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి మాట్లాడుతూ పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి వైద్యులను సంప్రదించి అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ బాబు, మానసిక వైద్య విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ వీవీ కిరణ్, డాక్టర్ సాయి కిరణ్, సాయి కృష్ణ, నిమిష, శ్రీలక్ష్మి, పి.నాగజ్యోతి, మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.జ్యోతి బాబు పాల్గొన్నారు.

పెదకోనేరు పనులు వేగవంతం చేయాలి

- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)



పెదకోనేరు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: నగరంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయానికి చెందిన పెదకోనేరు(కల్యాణ పుష్కరిణి)ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) తెలిపారు. పెదకోనేరు అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 500 ఏళ్ల క్రితం కోనేటిలోని నీరు స్వామి ఆర్జిత సేవలకు వినియోగించేవారని, కాలక్రమేణ కోనేరును పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరిందన్నారు. భావితరాలకు కోనేరు గురించి తెలుసుకునే అవకాశం లేకుండా పోయిన నేపథ్యంలో తిరిగి కోనేరును పూర్తి స్థాయిలో పునరుద్ధరించి స్వామి వారి సేవలకు కోనేరు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. కోనేరు చుట్టూ పెద్ద ఎత్తున గ్రీనరీ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌లా నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా కుర్రా శ్రీను



నియామకపత్రం అందజేస్తున్న కేసన శంకరరావు

తెనాలి: శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షుడిగా, రెడ్‌క్రాస్ సొసైటీ, తెనాలి శాఖ సభ్యుడిగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కుర్రా శ్రీను ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. స్థానిక రైల్వే స్టేషను రోడ్డులోని బృందావనం హోటల్‌లో బుధవారం తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘం పట్టణ అధ్యక్షుడిగా కుర్రా శ్రీనుకు నియామకపత్రాన్ని అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం ద్వారకా శ్రీను, మహిళా కో–ఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి తిరువీధుల కిరణ్, ఆలా శివాజీ యాదవ్, ఎం.నాగదుర్గా తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూని సందర్శించిన ఆర్.నారాయణమూర్తి



సినీ దర్శకుడు ఆర్.నారాయణమూర్తిని సత్కరిస్తున్న ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి.రాజశేఖర్

ఏఎన్‌యూ: సినీ రచయిత, దర్శకుడు ఆర్.నారాయణ మూర్తి బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. వీసీ ఆచార్య పి.రాజశేఖర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. యూనివర్సిటీలో జరుగుతున్న విద్య, పరిశోధన, బోధన అంశాలను వీసీ ఆయనకు వివరించారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సీడీసీ డీన్ ఆచార్య కె.మధుబాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య సీహెచ్ స్వరూపరాణి, ఆచార్య సిద్దయ్య, దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, సోషియాలజీ విభాగాధిపతి ఆచార్య వెంకటేశ్వర్లు, సీఈ నరసారెడ్డి, ఏసీఈ ప్రకాశరావు, యూనివర్సిటీ ఇంజనీర్ కుమార్ రాజు పాల్గొన్నారు.

అఖిలాంధ్ర సాధు పరిషత్‌లో పునఃప్రతిష్టా మహోత్సవం



ప్రతిష్ట అనంతరం పూజలు

తెనాలి: పట్టణంలోని అఖిలాంధ్ర సాధు పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడు, కాశీవిశ్వనాథ శివలింగ పునఃప్రతిష్టా మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. నాజరుపేటలోని సాధు పరిషత్ కార్యాలయంలో విశేష హోమాలు, పంచామృతాభిషేకాలను జరిపి, విగ్రహాలను ప్రతిష్ఠించారు. గత నెల 29 నుంచి మూడురోజులపాటు శ్రీపరా విద్యానందగిరి మాతాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను జరిపారు. బుధవారం యంత్ర సహిత స్థాపిత దేవతా పూజలు, గర్త సంస్కరణ, రత్నన్యాసం, బీజన్యాసం చేశారు. ఉదయం 8.12 గంటలకు శ్రీ సాధు మహాత్ముల చేతులమీదుగా యంత్ర, శ్రీకృష్ణ పరమాత్మ, శ్రీకాశీ విశ్వనాథ శివలింగ ప్రతిష్టాపనను ఎంతో వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాధు పరిషత్ కార్యదర్శి కోరట్ల జగదీశ్వరానందగిరి పర్యవేక్షించారు.

ప్రజలకు మంచి చేయాలన్నదే సీఎం జగన్ సిద్ధాంతం

రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారు పి.నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న పి.నాగార్జునరెడ్డి

కొల్లిపర(తెనాలి): నమ్మిన సిద్ధాంతాలను వాస్తవ రూపంలోకి తీసుకొచ్చి ప్రజలకు మంచి చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోరుకుంటారని, చంద్రబాబు పాల సీ మాత్రం నిత్యం అబద్ధాలు చెప్పటం, నమ్మినవారిపై చేతులు పెట్టి నట్టేట ముంచటమేనని రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారు పి.నాగార్జునరెడ్డి అన్నారు. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండల గ్రామాల్లో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఉపాధిహామీ పనుల నుంచి జగనన్న కాలనీలు, రైతు భరోసా కేంద్రాల నుంచి, సచివాలయాలు, ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల సహా పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి సేవలు అందుతున్నాయి? ఇంకా ఏవైనా సమస్యలున్నాయా? అంటూ ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరునూ తెలుసుకున్నారు. శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల సంఘం కలెక్షన్ సెంటర్‌కు వెళ్లి, సంఘ పనితీరును స్వయంగా చూశారు. భోజన విరామ అనంతరం ఎంపీపీ కార్యాలయంలోని సమావేశపు హాలులో వివిధ సమావేశాలను నిర్వహించారు. తొలుత డ్వాక్రా మహిళలు, వీఏలు, వీవోలతో, తర్వాత పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. వారి కార్యకలాపాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చంద్రబాబు సొంత మామపై చేతులుపెట్టి, ఆయన మరణానికి కారకుడైనట్టు నాగార్జునరెడ్డి గుర్తుచేశారు. బావమరిది హరికృష్ణ రాజ్యసభకు రాజీనామా చేసినపుడు, కారణం తెలుసుకుని కొనసాగేలా చూడకుండా, కనీసం అడగలేదన్నారు. అలాంటి చంద్రబాబు ఇప్పుడు ప్రజలను పట్టించుకుంటానంటూ తిరుగుతుంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. రాజధానిలో పేదలకు ఇళ్లస్థలాలు ఇస్తుంటే కోర్టులో కేసులు వేయించారని, ప్రతి విషయంలోనూ అడ్డుపడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని చెప్పారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై లేనిపోని నిందలేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఏవైతే హామీలనిచ్చారో 99 శాతం నెరవేర్చినట్టు గుర్తుచేశారు. నాలుగేళ్లలో రూ.2.25 లక్షల కోట్ల సంక్షేమాన్ని అర్హత గల పేదలందరికీ నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్టు చెప్పారు. విద్య, వైద్యం రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను తీసుకొచ్చినట్టు చెప్పారు. వ్యవసాయరంగాన్ని ఆదుకుంటున్నారని తెలిపారు.

చిత్రలేఖనంలో శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: ఏసీ కళాశాల వద్ద ఉన్న ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనంపై శిక్షణ కల్పించారు. ఉపాధ్యా యిని పి.స్వప్న సైన్స్‌కు సంబంధించిన పు డ్ కాంపొనెంట్స్, కార్బో హైడ్రేట్స్, ప్రొటీ న్స్, ఫ్యాట్స్, మినరల్స్, వాటి ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

గుంటూరు ఈస్ట్: యువతి కనిపించకుండాపోయిన ఘటనపై పోలీసులు కేసు నమో దు చేశారు. పట్టాభిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రవీంద్ర నగర్‌లో నివశించే ఓ కుటుంబానికి చెందిన 19 సంవత్సరాల యువతి బుధవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం వెతికి కనిపించకుండా పోయినట్లు నిర్ధారించుకున్న కుటుంబ సభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రసన్నాంజనేయస్వామికి అభిషేకాలు

ఫిరంగిపురం: మండలంలోని వేమవరంలోని సువర్చలాసమేత ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఉదయాన్నే వేద పండితులు పరాంకుశం అజయ్‌బాబు స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నాగవల్లీదళాలతో అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. కార్యక్రమాలను పొట్టి వీరేశం గుప్తా, కె.పేరారెడ్డి పర్యవేక్షించారు.

అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టుకు దరఖాస్తు

ఫిరంగిపురం: అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ పి.ప్రసూన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండాలపాడు గ్రామంలోని బీసీ–2లో అంగన్‌వాడీ సహాయకురాలి పోస్టునకు అర్హులైన వారు జూన్ 7లోగా దరఖాస్తులు ఫిరంగిపురం ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ఇళ్ల మధ్యలో కొండ చిలువ

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని 15వ వార్డు పద్మశాలి బజార్‌లో ఓ కొండచిలువ బుధవారం రోడ్డుపై తిరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో చూసిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికంగా నివాసముంటున్న వారు సచివాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో శాటినేషన్ సిబ్బంది కొండచిలువను పట్టుకునేందుకు ప్రయత్నించగా, పక్కనే ఉన్న కల్వర్ట్‌లోకి దూరడంతో రెండు గంటల పాటు సిబ్బంది ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయింది. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు గ్రామ సచివాలయ సిబ్బంది తెలిపారు.

తోపుడు బండ్లు అందజేత

మంగళగిరి: నలుగురు చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) సాయంతో తోపుడు బండ్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు సంకె సునీత, కలకోటి స్వరూపారాణి, కలకోటి బోయేజు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలపై పంపిణీపై సమీక్ష సమావేశం

తాడేపల్లిరూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని ఇళ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా సీఆర్‌డీఏ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. ప్రాంతాల వారీగా అధికారులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉండవల్లికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని జూన్ 2వ తేదీ నిర్వహించనుండడంతో వలంటీర్లతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రాధాకుమారి మాట్లాడుతూ ఉండవల్లికి చెందిన లబ్ధిదారులకు సీఆర్‌డీఏఏ పరిధిలోని కృష్ణాయపాలెంలో ఇళ్ల ప్లాట్లను కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉండవల్లి 1,2 సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రకాష్, శ్రీనివాసరావు, వీఆర్‌ఓ హుసేన్, సర్వేయర్ తేజ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నెహ్రూనగర్: గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులు భర్తీకి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణవేణి బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. శారదా కాలనీలో (అంగన్‌వాడీ కార్యకర్త), అంకిరెడ్డిపాలెం, శ్రీకృష్ణదేవరాయ నగర్, సమ్మర్ పేట, గణేష్ నగర్ 1, ఆర్టీసీ కాలనీ, వెంగళరావు నగర్ 1 ప్రాంతాలలో అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని చెప్పారు. అర్హులైన వారు జూన్ 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



పాత గుంటూరు: స్తంభాలగరువు కోదండ రామస్వామి దేవస్థానంలో ఏకాదశి పురస్కరించుకొని బుధవారం కళారత్న డాక్టర్ మహంకాళి సూర్యనారాయణ శర్మ శిష్య బృందం చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. జి.వైష్ణవి, రేష్మిత, లిఖిత, వర్షిణి, హర్షిని, పద్మ, యశస్వి శ్రీయ, ఆర్ .వైష్ణవి, పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమాన్ని మహంకాళి నాగలక్ష్మి పర్యవేక్షించారు.